❖•❖•❖ 47 ❖•❖•❖

# యేసు ఒంటరితనము

*"... నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" (మత్తయి 27:46).*

గొప్ప గొప్ప యుగపురుషులు, కొంత మేరకు, ఎల్లప్పుడు ఒంటరివాడై యుండిరని చరిత్ర బయలుపర్చుచున్నది. వారు చిరస్మరణీయమైన వారి పనులను మరియు ఆలోచించిన అనూహ్యమైన ఆలోచనలను ఇతరులు కొందరు అవగాహన చేసికొనగలిగిన బతుకుబాణిల హద్దుల లోపలనే రచించారు. ఈ లక్షణము మన రక్షకుడు, "మనుష్యులవలన విసర్జింపబడినవాడును, వ్యసనాక్రాంతుడుగాను ... మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను" అని ప్రవచనములో యెషయా వివరించిన, వాని విషయంలో కూడ వాస్తవమే (యెషయా 53:3ఎ, బి).

యేసు ఒంటరితనము, మానవుని చేత వదిలిపెట్టబడుట మాత్రమే గాక దేవుని కూడ విడిచిపెట్టబడినప్పుడు, సిలువ యొద్ద కానవచ్చినంత స్పష్టంగా మరెక్కడనూ కనబడలేదు. "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యివిడిచితివి?" అని ఆయన వేసిన కేక ఆయన సిలువ మీద ఆరుగంటలు ఆవేదన పడిన తరువాత వేయబడింది. ఆయన సిలువ మీద నుండి పలికిన ఏడు పలుకులలో ఇదొక్కటి మాత్రమే మత్తయి వ్రాసిన సువార్తలోను (మత్తయి 27:46) మార్కు వ్రాసిన సువార్తలోను (మార్కు 15:34) వ్రాయబడియున్నది. యేసు తన శ్రమలనన్నింటిని ఒంటరిగా ఎదుర్కొన్నాడు, మరియు ఈ సజీవ మరణాంత సమయంలో ఆయన అనుభవించుచుండినది ఎంత నిరాశామయమును భయంకరమైనదై యున్నదో వ్యక్తము చేయుటకు ఆయన కీర్తనలు 22లోని మొదటి వచనాన్ని ఉల్లేఖించి పలికాడు. కీర్తనలలో, మన ప్రభువు హృదయమును నింపిన వాటిలో, ఆయన జీవితము మరియు మెస్సీయా సంబంధిత సంకల్పముల గూర్చిన ఒక అతి స్పష్టమైన అర్థవివరణను మనము గమనించగలము. ఇద్దరు సువార్త రచయితలు, ఆయన అడిగిన ప్రశ్నలో గల శక్తి మరియు ప్రాముఖ్యతనుబట్టి, ఆయన పలికిన మాటలను మనకిచ్చారు: "ఏలీ, ఏలీ,[1] లామా సబక్తానీ." అటుతరువాత వారు దాని అనువాదమునిచ్చారు: "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" ఖచ్చితంగా, ఈ కేక మన నిమిత్తము మన రక్షకుడు భరించిన ఆధ్యాత్మిక మరియు శారీరక వ్యథను గూర్చిన ఒక ప్రత్యక్షికరణమును ఆయనకు పాపులతో నిండియున్న

లోకము అందుగల ప్రేమకు అతి గొప్ప నిదర్శనమునై యున్నది.

ప్రభువు విమోచించినవారొక్కరైనను
ఎరిగియుండలేదు ఎప్పుడైనను
దాటిపోయిన నీటి లోతునైనను
నిశీధ రాత్రి చీకటినైనను
తప్పిపోయిన తన గొఱ్ఱెను కనుగొనక మునుపైనను.[2]

మన రక్షకుని పెదవుల నుండి వచ్చిన ఈ ప్రశ్నను మనము కొంచెమాలోచిస్తే, మనము క్రీస్తు శ్రమలలోని అతి పరిశుద్ధమైన అంశములోనికి ప్రవేశిస్తాము. ఆయన పలికిన కేకలో గల ఆరు పదములను మనము ఒక్కొక్క దానిని వేరువేరుగా తలపోయవలెను.

ఈ కేకలోని మొదటి పదము, "ఏలీ" (*eli*) రెండు పర్యాయములు ఉచ్చరింపబడింది. యేసు. "నా దేవా, నా దేవా" అని కేక వేశాడు. ఆయన మాటలు కేవలము ఒక ప్రశ్నే కాదు; అవి ఒక ప్రార్థనయై యుండినవి. సిలువ మీద నుండి యేసు పలికిన ఏడు పలుకులను సువార్తల రచయితలు రచించారు. ఏడింటిలోని మూడు ప్రార్థనలై యుండినవి. ఖచ్చితంగా దేవదూతలు దిగ్భ్రాంతితో ఊపిరాడకుండా ఉండునట్లు బలవంతము చేసిన మరణవేదన కోరల్లో, మన రక్షకుడు సకల కాలములందలి విలాపములలో ఒక అతి చిన్నదియు అతిగా కలత కలిగించు విలాపమును తన ప్రార్థనలో పేర్కొన్నాడు.

రెండవ మాట, "ఎందుకు." ఈ క్షణము, రెండు నిత్యత్వముల నడుమ నుండిన అతి క్షణికమైన ఈ క్షణము, యేసు ఆకాశమువైపు కన్నులెత్తి, "ఎందుకు" అని దేవుని అడిగిన సమయమని సువార్తలలో వ్రాయబడియున్నది. మనము దీనిని కొంచెం దీర్ఘంగా ఆలోచిస్తే, మరణించుచుండినవాడు ఒక మామూలు మనిషి కాదని మనము సామాన్యముగా చెప్పుకొనవచ్చును. ఆయన మరణము మామూలు సిలువమరణము కాదు. దేవుని కుమారుడు ఈ హృదయవిదారకమైన ప్రశ్నతో పరలోక పైకప్పును గట్టిగా తట్టునట్లు చేసిన విస్తృతంగా వర్తించే బహుముఖ పర్యవసానములు. భూమిని బ్రద్దలుచేసిన ఇటువంటి సంఘటన యింకొకటి ఏదై యుండగలదు?

మూడవది, "యున్నావు" యేసు సిలువ మీద అనుభవించిన చిత్రహింస దాదాపు చరిత్రయైనది. ఆయన ప్రశ్న, "నీవు నన్ను విడిచిపెట్టెదవా?" అనునది కాదు గాని "నీవు నన్నెందుకు విడిచిపెట్టితివి? విడిచిపెట్టి యున్నావు?" అనునదే. ఆయన తనకు జరిగిన విషయాన్ని వివరిస్తున్నాడు. ఆయన చేపట్టిన ప్రయాణ పటమును గుర్తించుచు వచ్చుచున్నాడు, ఆయన దాటి వచ్చిన లోయ పటమును, గురుపెట్టుచున్నాడు. ఆయన ఒంటరిగా సహించిన నిగూఢ రాత్రి గూర్చిన ఒక వర్ణనను తెలియజెప్పుచుండెను. యేసు, తన స్వంత మాటలలో, ఆయన పొందుకొనుచుండిన సిలువమరణము ఎలా ఉన్నదో చిత్రీకరించిన స్థలము లేఖనములలో ఇదొక్కటే!

నాల్గవ మాట, "నీవు," యేసు, "యూదా, నీవు నన్నెందుకు అప్పగించావు?" అని సులభంగా అడిగియుండగలడు. ఆయన, "పేతురూ, నీవు నన్నెరుగవని ముమ్మారు ఎలా బొంకగలవు?" అని అడిగియుండగలడు. శిష్యులందరిని చూచి, "నాకు అత్యవసరమైయుండిన సమయంలోనే మీరంతా ఎక్కడున్నారు? మీరంతా ఎందుకు పారిపోయారు?" అని

అడిగియుండగలడు. ఆశ్చర్యమేమంటే, ఆయన వీటిలో ఏ ప్రశ్ననైనను అడుగలేదు. లేదు, అడుగలేదు! దేవుని మాత్రమే ప్రశ్నించాడు! ఆయన తన కళ్లను సర్వశక్తిమంతుడైన దేవుని వైపు తన స్వంతవారి కొరకు ఎల్లప్పుడు చింతించు దేవుని వైపు – మళ్లించాడు; అనాథలను, విధవరాండ్రను, మరియు హీనముగా ఎంచబడువారిని ప్రతిరక్షించువాడు; వాగ్దానము చేసి నెరవేర్చుకుండా ఎన్నడునూ మాట తప్పని మరియు ఇక ఎన్నటికినీ కూడా మాటతప్పని గొప్ప దేవుని వైపు మళ్లించాడు. ఆయన ఈ పరిశీలనాత్మకమైన ప్రశ్నను నీతిమంతుల స్నేహితుడును పాపుల రక్షకుడునైయున్నవానిని అడిగాడు. తండ్రియైన దేవుడు యేసును, ఆయన ఏకైక కుమారుని ఎలా విడిచిపెట్టగలడు?

ఐదవ మాట, "విడిచితివి," యేసు అడుగుచుండినది క్రమశిక్షణ గూర్చి కాదు. ఆయన ఆలస్యమైన ప్రతిస్పందన లేదా అర్థవంతమైన మరొక సమయం వచ్చేటంత వరకు రాకుండా ఆపుజేయబడియుండిన ప్రత్యుత్తరము గూర్చి విచారణ జరిపించుటలేదు. దానికి భిన్నంగా, ఆయన తన తండ్రి చేత బొత్తిగా విడనాడబడుట గూర్చి ప్రార్థించుచుండెను. తండ్రి నుండి వేరు చేయబడియుండుట మన మనస్సులు అర్థంచేసికొనగల తీవ్రముగా మంటపుట్టించు బాధయై యున్నది. యేసు – దేవుని కుమారుడు, దైవత్వములోని రెండవ సభ్యుడు – తన తండ్రి సహవాసమును ఒక్క క్షణమైనా ఎడబాసి యుండుట ఎన్నడునూ ఎరిగియుండలేదు. దేవుని వ్యక్తిత్వము మరియు కటాక్షములో నుండి ఈ నిరాశామయమును విషాదాంతమునైన ఏర్పాటును అనుభవించుట సిలువ యొక్క భయభీతిని గొలుపు కోణమై యుండును.

అరవ పదము, "నన్ను," తన తుది శ్వాస వరకు కూడ దేవునికి అవిధేయుడై యుండిన దొంగ, "దేవా, నీవు నన్నెందుకు విడిచితివి?" అని అడిగియుండవచ్చునని మనము ఊహించుకొనియుండవచ్చును. వాడు ఇహలోక జీవిత ముగింపు అంచుల వరకు చేరుకొని శూన్యమును, నిరాశామయమును, దేవుడులేని అనంతమైన నిత్యత్వమును చూచినప్పుడు, ఆయన నుండి ఎప్పటికి వేరైపోవుటలో గల భయంకరత్వము గూర్చి వాడు దేవునికి మొరపెట్టి యుంటాడు. కానీ యేసు అలా కాదు! ఈ ప్రశ్న యేసు నోటి నుండి వస్తుందని మనమెన్నడునూ ఊహించుకొనియుండము! ఏదిఏమైనా, ఇది నిజము. ఈ మొర పెట్టుచుండినది యేసు, దేవుని కుమారుడు, దైవికమైనవాడు, మెస్సియా, లాజరును లేపినవాడు, రోగులను స్వస్థపరచినవాడు, మహా వైద్యుడునై యుండెను. దీనిని ఎవరు అర్థంచేసికొనగలరు?

> చీకటిలో సూర్యుడు దాగుకొనెను,
> వాని మహిమలను వాడు మూసివేసెను,
> మానవుని, సృజింపబడిన వాని పాపము కొరకు
> శక్తిమంతుడైన సృష్టికర్త, క్రీస్తు మరణించినప్పుడు.[3]

వేదనతో యేసు వేసిన ఈ కేక సిలువ యొద్ద ఎంతో ఎక్కువ శారీరక బాధ సంభవించినదని సూచించుచున్నది. ఔను, శ్రమ – మనము గ్రహించగలిగిన దాని కంటే ఎక్కువ శ్రమ – ఉండింది, కానీ సిలువ అర్థం ఆ శ్రమను అధికమించినదై యుండింది. *సిలువ అంటే యేసు అనుభూతి చెందినది మాత్రమే కాదు;* అది ఆయన చేసిన చర్యయై యున్నది. ఒక గొప్ప సంఘటన, ఒక దేవుడు మానవ సంఘటన, నిత్యత్వము మరియు కాలము యొక్క కేంద్ర బిందువునకు సంబంధించిన సంఘటన సంభవించింది. యేసు సిలువ

మరణము నిమిత్తము, తనను తాను అప్పగించుకొన్నాడు, పరలోకము మరియు నరకము యొక్క ఉగ్రతను ఇష్టపూర్వకంగా సహించాడు, మన పాపముల నిమిత్తము తనను తాను అర్పించుకొన్నాడు. ఆయన సకల యుగముల పాపమును – ఆదాము మరియు హవ్వ చేసిన మొదటి పాపము మొదలుకొని చరిత్ర పుటల్లోని ప్రతి నిత్యము జరిగిన దేవుని చిత్తమునకు విరోధమైన ఉల్లంఘనల ఫలితంగా ప్రవేశించిన పాపమును తనయందు భరించాడు. మన ఒక్కొక్కరి చేత ఆయనపై వేయబడిన పాపముల మోతను, తన వీపుపై వేసికొని, దేవుని సన్నిధిలో నుండి, క్షమాపణా బుట్టలో వేసికొని మోసికొని వెళ్లాడు.

❖◆❖◆❖

*"మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి" (1 పేతురు 2:24).*

*"మనము క్రీస్తుతోకూడ చనిపోయిన యెడల, ... ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము. ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై, ఒక్క మారే చనిపోయెను; గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలె మీరును పాపము విషమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి" (రోమీయులకు 6:8-11).*

---

సూచనలు

[1]"నా దేవా, నా దేవా" అను మాటలకు మత్తయి 27:46 హెబ్రీ పేరు "ఏలీ, ఏలీ" అని వాడుచున్నాడు, మార్కు 15:34 అరమెయిక్ పేరు "ఎలోయీ, ఎలోయీ" అని వాడుచున్నాడు. [2]Elizabeth C. Clephane, "The Ninety and Nine," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La: Howard Publishing Co. 1949). [3]Ralph E. Hudson, "Alas! and Did My Savior Bleed?" *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).